# మిడ్‌నైట్ ఛానెల్

## ఎం.ఆర్.రాజీ

"సర్... కారు రెడీగా వుంది. బయల్దేరుతారా?" సెక్రటరీ లూసీ వచ్చి అడిగింది. రివాల్వింగ్ చెయిర్‌లో రిలాక్సయిన భరద్వాజ కళ్లు తెరిచి సెక్రటరీ వైపు చూసి, "ఇప్పుడు యింటికెళ్లే మూడ్ లేదు" అన్నాడు.

"మరి... నేను బయల్దేరనా?" అడిగింది సెక్రటరీ లూసీ.

"అర్జంట్‌గా వెళ్లాలా?" మూసిన కళ్లు తెరవకుండానే అడిగాడు భరద్వాజ.

"అర్జంట్ అంటే అర్జంటేమీ కాదు సార్... కానీ వెళ్ళాలిగా..." ఏమనాలో తోచక అంది లూసీ.

మళ్లీ కళ్ళు తెరిచి లూసీ వైపు చూసాడు. చాలా అందంగా వుంటుంది లూసీ. చాలా షార్ప్ కూడా... మిడ్డీలో ఆడవాళ్ళు అందంగా వుండడం అరుదు. కానీ లూసీ అందం అంతా యింతా కాదు. అయిదున్నర అడుగులకు పైగానే పొడవు వుంటుంది. తెల్లటి ఛాయ. మంచి ఫిజిక్. కాస్మాటిక్స్ వాడినట్టే అనిపించదు. పెదాలెప్పుడూ తాంబూలం సేవించినట్లు ఎర్రగా వుంటాయి. పొడవుకు తగ్గ బరువు, బరువుకు తగ్గ అందమైన ఫిజిక్కు. ఆమె ఆఫీసులో చేరి సంవత్సరమైనా ఆమె పర్సనల్ విషయాలేవీ అడుగలేదు.

"లూసీ... యిఫ్ యూ డోంట్ మైండ్... ఓ గంట నాతో 'స్పేర్' చేయగలవా? అదీ హోటల్ రెసిడెన్సీలో" ఆమె వైపే చూస్తూ అడిగాడు. ఆమె ముఖ కవళికలు గమనిస్తూనే వున్నాడు.

మామూలుగా అయితే అమ్మాయిలను ఎలా ట్రాప్ చేయాలో తెలిసిన భరద్వాజ యిలా డైరెక్టుగా అడగడు. కానీ యిప్పుడు అడగక తప్పలేదు. యిప్పుడు తనకో అమ్మాయి

## షేమ్... షేమ్!

అవసరం. పచ్చిగా చెప్పాలంటే "వోన్లీ బెడ్ పార్ట్‌నర్ కావాలి" ఇంట్లో భార్యతో ఉదయమే గొడవ పడ్డాడు. దానిక్కారణం తన భార్య సౌదామినిని తను నిర్లక్ష్యం చేస్తున్నాడట. నేనంటే మీకు బొత్తిగా ప్రేమ లేదు. మీకోసం రోజూ కళ్లు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నాను. ఏ అర్ధరాత్రో వస్తారు. మీకోసం ఓ మనిషి ఎదురు చూస్తోందన్న యింగితం కూడా లేదు– లాంటి పదాలతో తన అక్కసును, కోపాన్ని భర్త ముందు వ్యక్తపరిచింది.

భరద్వాజ కామ్‌గా ఊర్కోకుండా తనూ ఆమెకు గట్టిగానే సమాధాన మిచ్చాడు. "నీకేం తక్కువ చేసాను. ఆస్తీ, అంతస్తూ యిచ్చాను. ఉదయం నుండి అర్ధరాత్రి వరకూ గొడ్డు చాకిరీ చేసేది నీకోసమే కదా... హాయిగా ఎ.సి.రూమ్‌లో తిని పడుకోలేక ఈ కుంటి సాకులు" అని!

ఇద్దరూ అలా అందంగా తెలుగులో కొంత సేపు, ఇంగ్లీషులో మరి కొంతసేపు ఒకరినొకరు విమర్శించుకున్నారు. తిట్టుకున్నారు.

* * *

యం.డి. హోదాలో ఉన్న భరద్వాజ కున్న గొప్ప వ్యసనాల్లో ఒకటి అమ్మాయిలకు ట్రాప్ చేయడం. అతనికి రోజుకో వెరయిటీ కావాలి. అమ్మాయిల కోసం అబద్ధాలు యిట్టే ఆడేయడంలో దిట్ట.

ఆరోజు కాన్ఫరెన్స్ ముగిసిపోగానే ఒకమ్మాయి కాల్‌షీట్ ప్రకారం వచ్చేయాలి. కానీ ఆ అమ్మాయి రాలేదు. ఈ రాత్రంతా యింటికి కెళ్లే మూడ్ లేదు. అందుకే చివరికి సెక్రటరీని లైన్‌లో పెట్టాడు.

* * *

"మీ మాట కాదనలేక వచ్చాను గానీ, నాకిలాంటివి బొత్తిగా నచ్చవు సార్..." రెసిడెన్సీ హోటల్‌లో, స్పెషల్ సూట్‌లో యం.డి. భరద్వాజ పక్కన కూచోని అంది లూసీ.

"నాకూ అంతే లూసీ. ఏదో మనసు బాగోక, యిలా వచ్చాను గానీ, నా జీవితంలో యిలాంటి వాటికి ఛాన్స్ లేదు" లూసీని దగ్గరకు లాక్కుంటూ అన్నాడు భరద్వాజ.

"అంటే, మీకు ఫస్ట్ ఎక్స్‌పీరియెన్సా?" అడిగింది లూసీ బాస్ కళ్ళలోకి చూస్తూ.

"అవును. నా జీవితంలో అబద్ధాలకూ, ఆడవాళ్ళకూ యింతవరకూ చోటులేదు. మొదటిసారిగా నీకు ఆ చోటు యిస్తున్నాను." మిడ్డీని ఎలా ఆమె నుంచి వేరు చేయాలా? అని ఆలోచిస్తూ అన్నాడు.

"థాంక్యూ... థాంక్యూ... బాస్... మీ హృదయమనే ఛాంబర్‌లో నాకే స్పెషల్ రివాల్వింగ్ చెయిర్ యిచ్చినందుకు" అంది లూసీ.

"నువ్వు తెలుగు సినిమాలు ఎక్కువగా చూస్తావా?" అనుమానంగా లూసీ వంక చూసి అడిగాడు భరద్వాజ.

"మలయాళ సినిమాలు కూడా..." అంటూ బాస్ తొడ గిల్లింది లూసీ.

"ఇలా గిచ్చడంలో యింత ఎంటర్‌టెయిన్‌మెంట్ వుంటుందని యిప్పుడే అర్థమైంది" అన్నాడు నవ్వుతూ. లూసీ తొడ గిల్లిన భాగాన్ని స్మూత్‌గా రాసుకున్నాడు.

కిల కిలా నవ్వింది లూసీ. అప్పటికే రాత్రి తొమ్మిది దాటింది.

"మనమిక నిద్ర పోదామా?" ఆవలిస్తూ అంది లూసీ వళ్లు విరుచుకుని.

"అదేంటి?" బిక్క చచ్చిపోయాడు భరద్వాజ.


"పోనీ లైటార్పేదా?" అంది.

అతని కర్థమైంది లూసీ భావం. అర్థం కానిది లూసీకి యింత టాలెంట్ ఎక్కడిదా? అని.

బాత్రూంలోకి వెళ్లి షవర్ తిప్పాడు. జల్లులా వచ్చిన గోరు వెచ్చని నీళ్లు అతని శరీరాన్ని తాకి మనసుకి హాయిగా అనిపించసాగింది. అప్పుడొచ్చిందో ఆలోచన. వెంటనే "లూసీ" అంటూ కేకేశాడు – బాత్రూంలో నుండి.

"ఇక్కడే వున్నాను. అదే బాత్రూం డోర్ దగ్గర. ఎప్పుడు పిలుస్తారా? అని ఎదురుచూస్తున్నాను."

గతుక్కుమన్నాడు భరద్వాజ. "అంటే నేను




పిలుస్తానని తెలుసా?" అన్నాడు బలహీనంగా.

"తెలుగు సినిమాలు ఎక్కువ చూస్తాను కదా" అంది బాత్రూం డోర్ కొద్దిగా తెరిచి.

అంతే లూసీని లోపలికి లాగాడు. షవర్ కిందికి నెట్టి, ఆమె మిడ్డీ తడిచాక విప్పి, సరి

గాలు చేసి, అలాగే ఆమెను బెడ్రూం దగ్గరికి వెళ్ళి... అతని ఆలోచనలు అలా వున్నాయి.

లూసీ లాగడంతోనే ఆమె ఒంటి మీద అచ్ఛాదనంగా వున్న ఒకే ఒక టర్కీ టవల్ కిందికి




జారిపోయింది. అతని కన్నా ఫాస్ట్‌గా ఆలోచించి, మిడ్డీ విప్పేసి, టర్కీ టవల్ ఒంటికి చుట్టుకుందన్న 'నగ్న' సత్యం అప్పటికిగాని తెలియలేదు.

అతను షాకింగ్‌గా చూస్తూండిపోయాడు.

నిలువెత్తు గ్రీకు శిల్పం...అచ్ఛాదనలు లేని ఓ అమ్మాయిని... అదీ అందమైన ఫిజిక్ను వున్న అమ్మాయిని బాబ్డ్ హెయిర్‌తో చూస్తోంటే మహా టెమ్టింగ్‌గా ఉంది. తడిచిన బాబ్డ్‌హెయిర్ నుండి నీరు కారుతోంది. ఆమె తలను ముద్దాడి, మధ్య లోతుల నుంచి జారిపోవాలని ప్రయత్నించి ఉక్కిరి, బిక్కిరి అయి, అతి కష్టంగా ఆమె నాభిని చేరి కిందికి జారుతూ నీటి చుక్కలు అగాధంలోకి వెళ్లిపోతున్నాయి.

ఎంతోమంది ప్రొఫెషనల్స్‌ని చూసిన భరద్వాజ అలానే చూస్తుండిపోయాడు. అతని అచేతనావస్థను గమనించి, అతని వెనగ్గా వెళ్ళి గట్టిగా వాటేసుకుంది.

"డియర్ బాసూ..." ఆమె పిలుపు మారింది. గొంతులో హస్కీనెస్ పెరిగింది, ఆ మూవులో క్రైవు, ఆమె ఎత్తయిన గుండెలు అతని వీపుకు తగిలి, అతడిలో వేడిని రాజేస్తుంటే, అతను మౌనంగా, అచేతనంగా ఉండిపోయాడు.

"ఏయ్... ఏమిటి... సిగ్గా... షాకా?" అంది.

అచేతనావస్థలో నుంచి చేతనావస్థలోకి వచ్చాడు లూసీ మాటలతో భరద్వాజ.

అతని చేతులు చక చకా కదిలాయి.

ఆమెను అలాగే రెండు చేతులతో ఎత్తుకుని బెడ్‌రూమ్‌లోకి చేరి బెడ్‌మీద పడుకోబెట్టాడు.

ఓ శిల్పానికి ప్రాణమొచ్చి పరుపు మీద విలాసంగా, కులాసాగా పడుకుండిపోయినట్టుంది ఆ భంగిమ.

అందమైన పాదాలు, నునుపు దేరిన కాలిపిక్కలు, పొడుచుకు వచ్చి, పదును తేలిన ఆ వక్ష సంపద, లోతైన నాభి, ఆమె అందాన్ని ఎక్కడ్నుంచి, ఎలా ఆస్వాదించాలో అర్థం కాలేదు.

అతనామె పాదాల నుంచి తన పెదవులతో దండయాత్ర ప్రారంభించాడు. ఆమె మెలికలు తిరిగిపోతూంది. నీలిరంగు బల్బు వెలుగులో ఆమె అనచ్ఛాదిత శరీరం మెరిసిపోతోంది. అతను రెచ్చిపోతున్నాడు.

అంత చలిలోనూ, ఏ.సిలోనూ అతనికి చెమట్లు పడుతున్నాయి. ఒక విధమైన ఉద్వేగంతో అతను వూగిపోతున్నాడు.

ఇద్దరి మధ్యా గెలుపూ, ఓటముల పందెం ప్రారంభమైంది ఇద్దరికీ గెలవాలనే ఆకాంక్ష.

ఆమెను శృతి మీటుతూ, తను రాగం పలుకుతూ... తీపి మూలుగులు, వేడి నిట్టూర్పులు... క్షణ క్షణం వేడెక్కి పోయేలా...

ఆమె ఎగిరెగిరి పడుతోంది.

అతను ఆయాసంతో మెలికలు తిరిగి రెచ్చిపోతున్నాడు.

ఒక్కక్షణం అతని ఒళ్ళు జలదరించింది.

అతనలాగే ఆమె మీద వాలిపోయాడు.

ఆమె అతని తలను తన గుండెలకు గట్టిగా హత్తుకొని, మత్తుగా అలాగే వుండిపోయింది.

ఆ క్షణం ఆమె అందించిన సుఖం ఖరీదు ఓ ఫ్లాటు కావచ్చు. నాలుగింతలు పెరిగే జీతమూ కావచ్చు.

అతనా రాత్రి అంతా ఆమెతో యుద్ధం చేస్తూనే వున్నాడు, గెలిచిన ప్రతీసారి, మరోసారి యుద్ధానికి సంసిద్ధం అవుతూనే ఉన్నాడు. ఆమె కూడా డిటోనే.

* * *

ఓపిక సన్నగిల్లి ఒకరిమీద మరొకరు వాలిపోయి, అలసి సొలసిపోయి "డార్లింగ్ బాగా అలసిపోయాం కదూ..." అన్నాడు భరద్వాజ లూసీతో.

ఆమె యిప్పుడు సెక్రటరీ కాదు. అతను బాసూ కాదు. యిప్పుడే కాదు... ఎప్పుడైతే వీళ్ళిద్దరి మధ్య 'ఆ' సంబంధం మొదలైందో... అప్పుడే ఆ క్షణమే రిలేషన్ పెరిగిన ఫీలింగ్.

"అవును డియర్..." అంది అతణ్ని అల్లుకుపోతూ.

"మేడ్ ఫర్ ఈచ్ అదర్ అంటే మనమేనా?" అతను అతిశయోక్తి జోడించి, ఆమె అవసరాన్ని గుర్తెరిగి అన్నాడు.

"అవునవును... మనమే" మత్తుగా అంది లూసీ.

* * *

సరిగ్గా అదే సమయంలో, అదే హోటల్‌లో వీళ్ల సూట్ ఎదురుగా వున్న మరో సూట్‌లో "థాంక్యూ డార్లింగ్... హేవ్ ఎ నైస్‌డే..." అంటూ ఆమె బుగ్గన చిటికేసి "స్వర్గం అంటే ఎక్కడో అనుకున్నాను. రాత్రి నీ దగ్గరే ఆ స్వర్గం ఉందని తెలిసింది" అతిశయోక్తి జోడించి అన్నాడు.

"అవున్మరి... మనం మేడ్ ఫర్ ఈచ్ అదర్ కదా..." నవ్వి అతని జుట్టులోకి వేళ్ళు పోనిచ్చి, జుట్టును చెరిపేస్తూ అంది.

అతనామెను అలాగే మీదికి లాక్కున్నాడు.

ఇద్దరి శరీరాలు అనాచ్ఛాదితంగా వున్నాయి.

ఆమె సౌదామిని... భరద్వాజ భార్య.

అతను విల్సన్... లూసీ భర్త.

మేడ్ ఫర్ ఈచ్ అదర్... వాటే షేమ్...

